క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

అర్వపల్లి: తెలంగాణ సాంస్కృతిక సారధి ఆధ్వర్యంలో బుధవారం పర్సాయపల్లిలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సీజనల్ వ్యాధులు హరితహారంపై ఆటపాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్పాల శేఖర్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన బీఆర్ఎస్



మాట్లాడుతున్న వంగూరి రమేష్

మద్దిరాల: బీఆర్ఎస్ పార్టీ దళితులను మోసం చేస్తోందని బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర జాయింట్ కన్వీనర్, మహబూబాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ వంగూరి రమేష్ అన్నారు. బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితుడిని సీఎం చేస్తానని చెప్పిన కేసీఆర్ దళితులను మోసం చేసి గద్దెనెక్కారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇచ్చే 1100 దళితబంధు యూనిట్లను నిజమైన నిరుపేద దళితులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు చేసిన మోసానికి గాను బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా పిలుపు మేరకు ఈనెల 14న మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నిర్వహించే నిరసనను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్, జిల్లా కార్యవర్గ సభ్యుడు జలగం అచ్చయ్యగౌడ్, మిట్టకోల వెంకన్న, యాకయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



మాట్లాడుతున్న లింగయ్య యాదవ్

సూర్యాపేటటౌన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు సంబంధించిన రెండు సంవత్సరాల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు రెండు రెట్లు పెంచాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సమావేశంలో సంఘం నాయకులు పోలోజు మహేష్‌చారి, వర్రె అంజి, నాగరాజు, ఉదయ్, శ్రావణ్, దేవేందర్ సాయి, అఖిలేష్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



సీఐ అశోక్‌రెడ్డి

సూర్యాపేట రూరల్: సూర్యాపేట రూరల్ సీఐగా అశోక్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనకు ఎస్ఐలు సాయిరాం, విష్ణుమూర్తి, నర్సింగ్ వెంకన్నగౌడ్, వెంకట్‌రెడ్డి, సిబ్బంది అభినందలు తెలిపారు.



ఎస్సై వెంకటరెడ్డి

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): ఆత్మకూర్ ఎస్సైగా వెంకటరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హుజూర్‌నగర్ పట్టణ ఎస్సైగా పనిచేసిన ఈయన బదిలీపై ఆత్మకూర్ వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై యాదవేందర్ రెడ్డి జిల్లా సీపీఓ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

ఎస్ఐకు సన్మానం

పెన్‌పహాడ్: ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన నర్సింగ్ వెంకన్నగౌడ్‌ను బుధవారం బీఆర్ఎస్ నాయకులు స్థానికంగా సన్మానించారు. వారిలో సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వావిళ్ల రమేష్, మామిడి శోభన్‌బాబు, నెమ్మాది వీరబాబు, గోపాల్దాసు వీరయ్య, గండమళ్ల నాగార్జున, దండెంపల్లి సత్యనారాయణగౌడ్, రమేష్, భూక్య బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

తుంగతుర్తి: మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో కసరబోయిన మహేష్‌కు మంజూరైన రూ.40,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అందజేశారు. కార్యక్రమంలో గడ్డం ఉప్పలయ్య, గుడ్ల వెంకన్న, మోడెం వెంకన్న, యాదగిరి, ప్రసాద్, మనోజ్, ఉప్పలయ్య, ముత్తిలింగం పాల్గొన్నారు.

వారం రోజులుగా అపరిశుభ్రంగా..

- జీపీ కార్మికుల సమ్మెతో పల్లెల్లో నిలిచిన పారిశుద్ధ్య పనులు
- చెత్తకుప్పలుగా దర్శనమిస్తున్న వీధులు
- రోజువారీగా సరఫరా కాని నీరు
- ఇబ్బందుల్లో ప్రజలు, పాలకవర్గాలు



తిమ్మాపురంలో రోడ్డుపై పారుతున్న మురుగు



పిచ్చిమొక్కలతో నిండిన మురుగు నీటి కాల్వ

అర్వపల్లి: గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య లోపిస్తోంది. తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు కనీస వేతనం అందించాలని, పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని తాము ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6 నుంచి గ్రామ పంచాయతీ (జీపీ) కార్మికులు నిరవధిక సమ్మెకు దిగడంతో వారం రోజుల నుంచి ఈ పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాల్లో వీధులు, మురుగు కాలువలను శుభ్రం చేసేవారు లేక పారిశుద్ధ్య సమస్య తీవ్రతరమవుతోంది. గ్రామాల్లో ప్రతిరోజూ కార్మికులు ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ తిరిగి తడి, పొడి చెత్తను సేకరించేవారు. ఈ క్రమంలో వీధులు, మురుగు కాలువల్లో చెత్తను తొలగించి శుభ్రం చేసేవారు. అయితే సమ్మె మూలంగా చెత్త సేకరణ ఎక్కడికక్కడ నిలిచిపోయింది.

చెత్తకుప్పలుగా మారుతున్న వీధులు

పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెతో గ్రామాల్లో వీధులు చెత్తకుప్పలుగా మారుతున్నాయి. అలాగే మురుగు కాలువలు శుభ్రం చేసేవారు లేక దుర్వాసన వస్తున్నాయని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు. ప్రధానంగా ప్రతిరోజూ వీధులకు నీటి సరఫరా చేసే ప్రక్రియ కూడా నిలిచిపోయింది. దీంతో ఇళ్లకు కుళాయిల ద్వారా అందే నీళ్లు సరిగా రాని పరిస్థితి ఏర్పడింది. అలాగే వీధి దీపాలు కూడా సరిగా వెలగడం లేదు. జాజిరెడ్డిగూడెం మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో 80 మంది వరకు మల్టీ పర్పస్ వర్కర్లు ఉండగా వీరంతా సమ్మెకు వెళ్లడంతో గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్య ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే తప్పని పరిస్థితుల్లో కొన్ని పనులను పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తిమ్మాపురంలో తన వార్డుకు సరిగా నీళ్లు సరఫరా కాక వార్డు మెంబర్ల ఫోరం జిల్లా అధ్యక్షుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్ తానే స్వయంగా గేట్‌వాల్వ్‌ను తిప్పుతూ ఇళ్లకు నీళ్లు పెడుతున్నాడు. ఇలా అన్ని గ్రామాల్లో కార్మికులు లేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఫలితంగా ప్రజలు, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

పర్మినెంట్ చేయాలి



గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలి. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి పెండింగ్ వేతనాలు ఇవ్వాలి.

– జీడి కృష్ణ, పంచాయతీ కార్మికుల సంఘం, మండల అధ్యక్షుడు

మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి



గ్రామ పంచాయతీల్లో పనిచేసే కార్మికుల మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. పంచాయతీల్లో కొత్తగా కార్మికులను నియమిస్తే పంచాయతీ తీర్మానం, డీపీఓ అనుమతి ఉండేలా చూడాలి.

– కన్నెబోయిన శ్రీశైలం, మల్టీ పర్పస్ వర్కర్

ఆలయ నిర్మాణానికి ఎంపీ కోమటిరెడ్డి విరాళం



విరాళం అందజేస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

తిరుమలగిరి (తుంగతుర్తి): తిరుమలగిరి మండలం కన్నారెడ్డికుంట తండాలో ఎల్లమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ఎంపీ రూ.50116 విరాళాన్ని బుధవారం గ్రామస్తులకు అందజేశారు. హైదరాబాద్‌లో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరడంతో ఆయన స్పందించి విరాళం అందించారు. ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన వారిలో ఎంపీటీసీ సభ్యుడు దరావత్ జిమ్మిలాల్, గిరిధర్‌రెడ్డి, సైదానాయక్, సోమ్లానాయక్, భగవాన్‌నాయక్, నిమ్మ, బాహుసింగ్, భాను తదితరులు ఉన్నారు.

గీతకార్మికులను అన్నివిధాలా ఆదుకుంటాం



పసునూర్‌లో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న పల్లె రవికుమార్

నాగారం: ప్రమాదానికి గురై మృతి చెందిన కల్లుగీత కార్మికుల కుటుంబాలను కల్లుగీత కార్పొరేషన్ ద్వారా అన్నివిధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ అన్నారు. నాగారం మండల పరిధిలోని పసునూర్ గ్రామానికి చెందిన చిత్తలూరి వెంకన్న ఇటీవల తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందటంతో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. గీత కార్పొరేషన్ ద్వారా రూ.25,000 సాయం అందించారు. రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా త్వరగా అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, పొదిల రమేష్‌గౌడ్, సర్పంచ్ వేర్పుల సాలయ్య, యారాల రాంరెడ్డి, చిల్లర చంద్రమౌళి, యారాల నర్సింహ్మారెడ్డి, కూరం వెంకన్న, కేశగాని అంజయ్య, కుంభం లింగయ్య, మొల్కపురి శ్రీకాంత్, చిత్తలూరి సాయిలు, మామిడి లక్ష్మయ్య, కృష్ణ, వెంకన్న, సోమయ్య, అంజయ్య, ఎల్లయ్య తదితరులున్నారు.

గౌడకులస్తుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మద్దిరాల: గౌడ కులస్తుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మద్దిరాలకు వచ్చిన ఆయనను మండల కేంద్రానికి చెందిన గీత కార్మికులు మర్యాదపూర్వకంగా కలిశారు. తాటి, ఈత వనాలకు 5ఎకరాల భూమిని కేటాయించాలని, మండల కేంద్రంలో గీత కార్మికులకు కమ్యూనిటీ హాల్‌ను నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గౌడ సొసైటీ అధ్యక్షుడు చిత్తలూరి సతీష్, చామకూరి కృష్ణయ్య, శ్రీను, కర్ణాకర్, మల్లారపు వెంకన్న, కృష్ణ, కాశయ్య, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన



పెన్‌పహాడ్ అర్ధనగ్న ప్రదర్శనలో గ్రామ పంచాయతీ కార్మికులు

చివ్వెంల(సూర్యాపేట): పంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం చివ్వెంల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వంటా–వార్పుతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో సాగర్, బానోతు కృష్ణ, బానోతు శంకర్, రాంబాబు, ప్రసాద్, పూలమ్మ, రాణి, చంద్రయ్య, వీరయ్య పాల్గొన్నారు.

అర్వపల్లి: తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం అర్వపల్లిలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో కార్మికుల సంఘం మండల అధ్యక్ష, ఉపాధ్యక్షులు జీడి కృష్ణ, కన్నెబోయిన శ్రీశైలం, గుగులోతు నాగులునాయక్, చెరుకు శంకర్, యాకూబ్, ప్రవీణ్, బాషమియా, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట వారు బుధవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో బక్కయ్య, నాగయ్య, రాజు, శోభ, మహేష్, యాకయ్య, ప్రసాద్, రమేష్, గౌరయ్య పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట) : గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చేపట్టిన సమ్మె బుధవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు తన్నీరు వెంకన్న, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు రూ. 20వేలకు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ధనియాకుల శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ వర్కర్లు బుధవారం అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రణపంగ వెంకన్న, నర్సయ్య, ఎల్లమ్మ, సత్తెమ్మ, వెంకటమ్మ, మట్టయ్య, దూదియా తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



సూర్యాపేటలో విద్యాసంస్థల బంద్‌లో పాల్గొన్న విద్యార్థి సంఘాల నాయకులు

సూర్యాపేటటౌన్: విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన పాఠశాలలు, ఇంటర్ కళాశాలల బంద్ విజయవంతమైనట్లు విద్యార్థి సంఘాల నాయకులు పోలెబోయిన కిరణ్‌కుమార్, ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. బుధవారం వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. కార్యక్రమంలో గోపగాని రవికుమార్, పుల్లూరి సింహాద్రిలు, దూదిపాల ప్రవీణ్, మేడిపల్లి ఉపేందర్, సాయి, పవన్, వినోద్‌కుమార్, తాళ్ల వినయ్, ఉజ్వల్, తరుణ్, బత్తుల వినయ్, గోపి, అజయ్ పాల్గొన్నారు.

నూతనకల్: వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నూతనకల్ మండలంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్ విజయవంతమైందని ఆ సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు బత్తుల సందీప్, కూసు బాలకృష్ణ, మణికుమార్, హరీష్, మనోహర్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ పిలుపు మేరకు ఆత్మకూర్ మండల వ్యాప్తంగా బుధవారం విద్యా సంస్థల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క, పీవైఎల్ మండల కార్యదర్శి కలంచర్ల శ్రీను, పీవైఎల్ గ్రామ శాఖ అధ్యక్షుడు కలంచర్ల ఎల్లయ్య, పీడీఎస్‌యూ నాయకులు మహేష్, లింగయ్య, రాంబాబు, రవి, శైలజ, ధనమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యువ ఉత్సవ్



బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

సూర్యాపేటటౌన్: సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం యువ ఉత్సవ్ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ బీరవోలు రవీందర్, జెడ్పీటీసీ జీడి భిక్షం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ యువతకు దేశభక్తి స్ఫూర్తిని, భారత స్వాతంత్ర్య పోరాట విలువలను తెలియజేసేందుకు యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యువ ఉత్సవ్ భారత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఐఈఓ కృష్ణయ్య, డీవైఎస్ఓ వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ యాదయ్య, రవి పాల్గొన్నారు.

రైతులను మోసం చేస్తున్న కేసీఆర్



అర్వపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తుంగతుర్తి: సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తామని హామీ ఇచ్చి రైతులను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ ఆరోపించారు. బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడిపాటి నర్సయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్‌రావు, మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు ముక్కల అవిలమల్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట): సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందనడం వట్టి బూటకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డ వద్ద గల సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేవలం 10 గంటలు, 12 గంటలు కరెంట్ ఇస్తుందన్నారు. రైతుల పేరు చెప్పి ప్రైవేట్ సంస్థల నుంచి కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తున్న కేసీఆర్ బండారాన్ని రేవంత్ రెడ్డి బయట పెడితే జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షఫీ ఉల్లా, స్వామి నాయుడు, వేణు గోపాల్‌రెడ్డి, రమేష్ నాయుడు, సోమయ్య, దేవేందర్, కృష్ణ, కుమ్మరికుంట్ల శ్రీను, శ్రీమాన్, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

భానుపురి (సూర్యాపేట): రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండీ.అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జమ్మిగడ్డలోని సబ్ స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేసి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల ఉచిత విద్యుత్ పేరుతో రైతులను మోసం చేస్తుందన్నారు. 12 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇవ్వడం లేదని ఏ సబ్‌స్టేషన్‌కు వెళ్లినా తెలుస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు రుద్రంగి రవి, నాగుల వాసు, అక్కేనపల్లి జానయ్య, పిడమర్తి మల్లయ్య, నాయకులు ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు, యలగందుల సాయినేత, భూక్య శివ నాయక్, పిడమర్తి రాజు, ఇర్ఫాన్ అహ్మద్, నరేందర్ నాయుడు, చెంచల నిఖిల్, గుణగంటి సైదులు, గోలి రాంరెడ్డి, నెలపట్ల రాజ్‌గోపాల్, యుగంధర్, కుడిమాల మహేష్, సోమగాని పృథ్వీ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

అర్వపల్లి: ఉచిత విద్యుత్ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించి, ఆయనపై అసత్య ప్రచారం చేయడాన్ని నిరసిస్తూ అర్వపల్లిలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య పాల్గొన్నారు.

నాగారం: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మాటలను బీఆర్ఎస్ పార్టీ వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నాగారం మండల కేంద్రంలో సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పథకాన్ని తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని, అధికారంలోకి రాగానే రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ యారాల ఇంద్రసేనారెడ్డి, పసుపులేటి వెంకట్‌రెడ్డి, కన్నెబోయిన వెంకటభిక్షం, నాతి వీరమల్లు, ఎల్మకంటి సోమన్న, జాజుల వీరయ్య, కట్కూరి వెంకట్‌రెడ్డి, మంగదుడ్ల దశరథ, బుక్క శ్రీను, పంది శ్రీను, సాయికుమార్, జక్కలి నరేష్, ఎస్‌కె.వలీ, కర్ణాకర్,భిక్షం, మల్లేష్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి): ఉచిత విద్యుత్ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న గ్లోబల్ ప్రచారాన్ని నమ్మొద్దని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్సోజు నరేష్ అన్నారు. బుధవారం తిరుమలగిరిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చెప్పిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు వక్రీకరించి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎండీ హఫీజ్, అబ్బాస్, రామోజీ, సజ్జన్, శ్రీను, నరేష్, లింగయ్య, ఉపేందర్, రాకేష్, మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా

నూతనకల్: ఉచిత విద్యుత్ సరఫరాలో ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నూతనకల్ మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట ఆ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విద్యుత్ కొనుగోళ్లలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల కృష్ణారెడ్డి, జటంగి గణేష్, ఇమ్మారెడ్డి మహేష్, భాను, వెంకటేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



నాగారంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



నూతనకల్‌లో ధర్నా చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



సూర్యాపేటలోని జమ్మిగడ్డలో సబ్‌స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

→ అల్పాహారం అందించడం అభినందనీయం

భానుపురి (సూర్యాపేట): ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు అల్పాహారం అందించడం అభినందనీయమని వాసవీ సుధాకర్ విజియస్ క్లబ్ అధ్యక్షురాలు సోమ పద్మ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమం బుధవారం 11వ రోజు చేరింది. ఈ సందర్భంగా సోమ మురళీమోహన్, రత్నకుమారిల కుమార్తె సంయుక్త జన్మదినం సందర్భంగా ఏర్పాటుచేసిన అల్పాహార పంపిణీ కార్యక్రమంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో సోమ రత్నకుమారి, పైడిమర్రి కేశవులు, వరుణ్ సాయి, లక్ష్మణ్, గుడిపాటి నాగరాజు, సతీష్, జూలకంటి నాగరాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

→ విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

నాగారం: మండల పరిధిలోని ఈటూరు గ్రామ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు టెక్నోడిట్ ఐటీ ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ వంగూరి దామోదర్ బుధవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. అదేవిధంగా పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.25వేల విరాళం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వాసం ప్రభాకర్, వంగూరి భిక్షం, పేరాల యాదగిరి, వంగూరి నాగార్జున, బొట్టు సైదులు, వంగూరి కుమార్, పరుశరాములు, దేవి, నరేష్, ఉపేందర్, దయాకర్, సందీప్, గోపి, రాజు, అంజయ్య, సమ్మయ్య, గణేష్, అవిలమల్లు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): మండల పరిధిలోని పాతర్లపహాడ్‌లో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ చెంచల రుక్మిణి తన సొంత ఖర్చులతో విద్యార్థులకు బుధవారం నోటుబుక్స్, పెన్నులు, పరీక్షా ప్యాడ్లను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

→ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శంకర్

అర్వపల్లి: జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తిరుగుడు శంకర్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శంకర్‌ను డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్‌లు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎస్‌కె.జానిపాష, వెంకన్న, ఎండీ అమీనుద్దీన్, పాష, నరేష్, శోభన్, సైదులు పాల్గొన్నారు.

→ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

తిరుమలగిరి (తుంగతుర్తి): ఆటో డ్రైవర్లు రోడ్లపై వాహనాలు నిలుపొద్దని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తిరుమలగిరి ఎస్ఐ ప్రసాద్ కోరారు. బుధవారం తిరుమలగిరిలోని పోలీస్‌స్టేషన్‌లో ఆటో డ్రైవర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

→ ఆర్టీసీ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్: ఆర్టీసీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి కోరారు. బుధవారం నూతనకల్ మండల కేంద్రంలో విలేజ్ బస్సు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శర్మ, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చివ్వెంల(సూర్యాపేట): క్రీడలతో మానసికోల్లాసం లభిస్తుందని మంత్రి జగదీష్‌రెడ్డి తనయుడు వేమన్ రెడ్డి అన్నారు. బుధవారం చివ్వెంల మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జేజేఆర్ మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భుక్యా సంజీవ్ నాయక్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

యువతకు క్రీడాస్ఫూర్తి అవసరం

పెన్‌పహాడ్: యువతకు క్రీడాస్ఫూర్తి అవసరమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో జీజేఆర్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పోటీలను మంత్రి జగదీష్‌రెడ్డి తనయుడు వేమన్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, మామిడి అంజయ్య, మండల కో ఆప్షన్ మెంబర్ రఫీ, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెరుగుతుంది

ఆత్మకూర్ (ఎస్)(సూర్యాపేట): క్రీడలతో యువతలో స్నేహభావం పెరుగుతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూడి నర్సింహారావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జీజేఆర్ కప్ క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వర్ణలత, పీఏసీఎస్ చైర్మన్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

ప్రమోషన్లు ఇవ్వాలి

మద్దిరాల: ఉపాధ్యాయుల బదిలీలపై కోర్టులో ఉన్న స్టేను వెకేట్ చేయడానికి సమయం పడుతున్నందున అడహక్ పద్ధతిలో రూల్ 10ఏ కింద ప్రమోషన్లు కల్పించాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మద్దిరాల మండలంలోని ఆయా పాఠశాలల్లో సభ్యత్వ నమోదు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి క్రాంతి కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ రాజశేఖర్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.